# కోలాటం పాటలు



నా చిన్నప్పుడు అమ్మగారి, అమ్మమ్మగారి ఊరు కృష్ణా జిల్లా చల్లపల్లిలో దసరాలకి, దీపావళికి కోలాటం తప్పనిసరిగా ఊరేగింపులో ఉండేది. నాకు గుర్తు ఉండి సంపటాలమ్మ గుడి రోడ్డు, కోమట్ల బజారు, చల్లపల్లి సెంటరు, అగ్రహారం, ఇంకా ఊర్లో ఉన్న సగం పైగా వీధుల్లో, కోట చుట్టూ ఊరేగింపు నడిచేది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

భలే ఉత్సాహంగా ఉండేది లెండి దసరా ,దీపావళ వచ్చిందంటే...పులి వేషాలు, హనుమంతుడి వేషం, కోలాటం, మిగతా వేషాలు, ఉట్టి కొట్టటం, ఒకటా రెండా - అసలు తెగ కోలాహలంగా ఉండేది అంటే నమ్మండి.. అందులో నాకు బాగా ఇష్టమయిన అంశం ఈ కోలాటం. ఆ కోలాటం కఱ్ఱల చప్పుళ్ళు చాలా లయబద్ధంగా ఉండి మనసుని ఉఱ్ఱూతలూగించేవి...ఈ కోలాటం ఆడేవాళ్ళు పాటలు పాడుకుంటూ , పది నుంచి నలభై మంది జట్టుగా చేరి ఆ కర్రలు తాకిస్తూ ఉంటే నాకు మటుకు భలే ఆశ్చర్యంగా ఉండేది...అసలు వీళ్ళు ఎలా ఈ ఉత్త కర్రలతో అంత సంగీతం ఎలా పుట్టిస్తున్నారా అని నా బుఱ్ఱని తొలిచేస్తూ ఉండేది...

ఇప్పుడు చల్లపల్లిలో కూడా అవి అన్నీ తగ్గి పోయినాయి అనుకోండి ...అది వేరే సంగతి...కాని మన సంప్రదాయాలని కొనసాగిస్తేనే మన మనుగడ అని ప్రజలు తెలుసుకున్ననాడు , మళ్ళీ పాత రోజుల్లాగా చాలా సంతోషంగా ఉండొచ్చు...ఇప్పటి తరానికి , మన పిల్లలకి ఇవి అన్నీ తెలియాలి అంటే ఎవరో ఒకరు అని కాకుండా మనం అందరం పూనుకుంటే తప్ప మన కళల భవిష్యత్తు అంధకారమే....

సరే ఇక ఉపోద్ఘాతం ఆపి, ఇక్కడ నాకు ఆ కోలాటం సమయంలో , ఆ జట్టు వారు పాడుకునే పాటలు గుర్తు ఉన్నంతవరకు వ్రాయాలి అని బుద్ధి పుట్టి , మా అమ్మ శ్రీమతి ప్రసూన గారి సాయంతో ఈ సంకలనం మొదలు పెట్టాను... మీకు తెలిసినవి కూడా పంపిస్తే సంతోషంగా ప్రచురిస్తాను....

ఈ వర్గీకరణ జానపద సాహిత్యంలోకి వస్తుంది అని అనుకుంటున్నాను. ఇది తప్పు అయితే పెద్దవారు సహృదయంతో సరిదిద్దమని విన్నపము.

మీ వంశీ



PDF created with pdfFactory trial version www.pdffactory.com





PDF created with pdfFactory trial version www.pdffactory.com

# కోలాటం పాటలు

**(I)**

కొండెకు పూలూ చుట్టవే
అమ్మ నన్ను
గోపాలకృష్ణుడనావే !!

చిన్నారి నామాలెట్టవే
అమ్మ నాకు
వన్నెల సొమ్ములెట్టవే !!

వీరుడని నన్ను పిలువవే
అమ్మ నన్ను
వీరులా ఖ్యాతి అనవే !!

కుచ్చులా జడ వెయ్యవే
అమ్మ నన్ను
కూర్మావతారుడనవే!

పతకాలు నాకు వెయ్యవే
అమ్మ నన్ను
అయోధ్య రాముడనవే!

చేతి వంకెలు నాకు పెట్టవే
అమ్మ నన్ను
వైకుంఠవాసుడనవే !



PDF created with pdfFactory trial version www.pdffactory.com

వేలికుంగరం నాకు పెట్టవే
అమ్మ నన్ను
వెలలేని కృష్ణుడనవే!

మొలకు గజ్జెలు నాకు పెట్టవే
అమ్మ నన్ను
మోహావతారుడనవే!

కాలికందెలు నాకు పెట్టవె
అమ్మ నన్ను
కలికావతారుడనవే !

ఒళ్ళంత సొమ్ము వేయవే
అమ్మ నన్ను
వజ్రాల వాసుడనవే!

పట్టుపంచెలు నాకు కట్టవే
అమ్మ నన్ను
పార్వతీ తనయుడనవే!



PDF created with pdfFactory trial version www.pdffactory.com



(II)

అటవీ స్థలముల కరుగుదమా
వటపత్రంబుల కోయుదమా !



PDF created with pdfFactory trial version www.pdffactory.com

జనులారా గుమిగూడుదమా
జటకోలాటము వేయుదమా !

ఒకరి నొకరి తానొక
కుడి ఎడమల
నొప్పుగ దీనిని తిప్పుదమా !

మంచిగంధమూ తీయుదమా
చెంచిత మెడకిది పూయుదమా !

మల్లెపూవులూ కోయుదమా
మందయానపై జల్లుదమా !

కోతాకొమ్మచ్చులాడుదమా
కోరి వనంబుల చేరుదమా!

దాగుడు మూతలు ఆడుదమా
తరువులచాటున దాగుదమా!

పిప్పపూవులూ ఏరుదమా
పిసువక మనమిపుడు పోవుదమా!



PDF created with pdfFactory trial version www.pdffactory.com

(III)

ఓ గణపతయ్య గణపతయ్య
ఉండ్రాళ్ళు నీకు పోతురా
ఓ గణపతయ్య
మందకొడిగా ఉండబోకురా !!

ఓ గణపతయ్య గణపతయ్య
జమ్మిపత్రి పూజసేతురా
ఓ గణపతయ్య
ముందె నీకు పూజ సేతురా !

ఓ గణపతయ్య గణపతయ్య
ఊరిలోన ఊరేగించెదరా
ఓ గణపతయ్య
ఉయ్యాలలు ఊపుతానురా !

ఓ గణపతయ్య గణపతయ్య
ఉండ్రాళ్ళు నీకు పోతురా
ఓ గణపతయ్య
మమ్ము ఎపుడు మరువబోకురా !!

keywords: kolatam, dasara, deepavali



PDF created with pdfFactory trial version www.pdffactory.com